# సీఎం సంకల్పం

23-7-2026 గురువారం

## జగన్ను కలిసిన వైసీపీ నేతలు







**మార్కాపురం, సీఎం సంకల్పం**

మార్కాపురం నియోజకవర్గంలోని వైసిపి ముఖ్య నాయకులతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముచ్చటించారు. మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి షంషేర్ తో పాటు ముఖ్య నాయకులు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడారు.

## చేనేతలతో కందుల సమీక్ష



**మార్కాపురం, సీఎం సంకల్పం**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణ,మార్కాపురం మండల,తర్లుపాడు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 27వ తేదీ నుండి జరగనున్న కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో సాధించిన సంక్షేమం మరియు అభివృద్ధిపై నిర్వహించవలసిన ఇంటింటి ప్రచారాన్ని ఏ విధంగా నిర్వహించాలి, ఏ రకంగా సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలి అని ముఖ్య నాయకులకు కొన్ని సూచనలు చేశారు. ఈ సమావేశంలో మార్కాపురం పట్టణ, మార్కాపురం మండల, తర్లుపాడు మండలాల ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

## డిప్యూటీ డిఇఓగా ప్రగడ శ్రీనివాసులు నియామకం



**మార్కాపురం, సీఎం సంకల్పం**

పెద్దారవీడు మండల విద్యాశాఖ అధికారిగా (ఎంఈఓ) సమర్థవంతంగా సేవలందిస్తున్న ప్రగడ శ్రీనివాసులు ని మార్కాపురం డివిజన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా (డిప్యూటీ ఈఈఓ) నియమించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.పెద్దారవీడు మండలంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రగడ శ్రీనివాసులు విశేష కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను మెరుగుపరచడం, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం, ప్రభుత్వ బడులో విద్యార్థుల రోల్ పెంచడం,బోధన-అభ్యసన ప్రక్రియను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఉపాధ్యాయులతో సమన్వయం సాధిస్తూ ప్రభుత్వ విద్యా కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షించారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు విద్యావేత్తలు శ్రీ ప్రగడ శ్రీనివాసులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**గిద్దలూరు, సీఎం సంకల్పం**

మార్కాపురం జిల్లా, గిద్దలూరు పట్టణం సమీపంలోని ఒంగోలు హైవే రోడ్డులో అధిక వేగంతో వెళుతున్న కారు ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొనడంతో కారు డ్రైవర్, అందులో ప్రయాణిస్తున్న బాలుడు మృతి చెందాడు. కార్ లోని మిగతా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బొలెరో వాహనం డ్రైవర్ కు స్వల్ప గాయాలు. కారులో ప్రయాణిస్తున్న వారందరూ కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన నల్గొండ జిల్లా ,చింతపల్లి మండలం, మాల్ గ్రామానికి చెందిన వారు ,వీరంతా తిరుపతికి వెళ్లి అక్కడి నుంచి మహానంది దర్శించుకుని శ్రీశైలానికి వెళుండగా ప్రమాదం జరిగింది చనిపోయిన డ్రైవర్ శేఖర్ (40)సంవత్సరాలు, చిన్న (రెండు సంవత్సరాల) మిగిలిన ముగ్గురు తండ్రి పేరు సిద్ధగోరి .మహేష్ భార్య మానస ,కుమారుడులలిత్ కుమార్ గాయాలయ్యాయి . స్థానిక పోలీసులు ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు

